No. of Printed Pages : **6**

# 5001

Register Number

## Language – Part IV – TELUGU

Time Allowed : 3.00 Hours ] [ Maximum Marks : 100

**గమనిక :** (1) ప్రశ్నపత్రిక ముద్రణము సరిగ్గా ఉన్నదా అని చూడుము. ముద్రణలో ఏదేని కొరత ఉన్నప్పుడు వెంటనే మీ గది విచారకునికి తెలియజేయుము.

(2) రాయడానికి మరియు అండర్‌లైన్ చేయడానికి **నీలం** లేదా **నలుపు** రంగు సిరా మాత్రమే ఉపయోగించండి.

### భాగము – I / PART - I

**(15 మార్కులు) / (15 Marks)**

ఈ క్రింది వానికి **సరైన** సమాధానాలు ఎంచుకోండి. **15x1=15**

Choose the **correct** answer.

**1.** "సౌధం" అను పదమునకు అర్థము __________.

(అ) భవనం (ఆ) మేడ (ఇ) ఇల్లు

**2.** "ఉత్సవం" అను పదమునకు పర్యాయపదాలు __________, __________.

(అ) పండుగ, పబ్బం (ఆ) ఆట, పాట (ఇ) ఆకాశం, అంబరం

**3.** "హరి" అను పదమునకు నానార్థాలు __________, __________.

(అ) శెత్రువు, శూన్యం (ఆ) విష్ణువు, సూర్యుడు (ఇ) ఈశుడు, రాముడు

**4.** హృదయం అను పదమునకు ప్రకృతి :

(అ) ఎద (ఆ) ఉదయం (ఇ) ఆపద

**5.** 'గారవం' అను పదమునకు వికృతి పదాన్ని వ్రాయము.

(అ) గౌరవం (ఆ) గౌనము (ఇ) గోడ

[ Turn over

6. ఊరంత అను పదమును విడదీసి వ్రాయుము.

(అ) ఊరు+అంత (ఆ) ఊరు+ఎంత (ఇ) ఊరు+యంత

7. దేవాలయం అనునది __________ సంధి.

(అ) గుణసంధి (ఆ) త్రికసంధి (ఇ) సవర్ణదీర్ఘసంధి

8. గడిచి పోయిన కాలాన్ని ఏమని పిలుస్తారు ?

(అ) వర్తమానకాలము (ఆ) భవిషత్కాలము (ఇ) భూతకాలము

9. రాము అనునది __________ ఏ వాచకానికి చెందినది.

(అ) అమద్వాచకం (ఆ) మహద్వాచకం (ఇ) అమహద్వాచకం

10. మ స జ స త త గ అనునది ఏ వృత్త గణము ?

(అ) ఉత్పలమాల (ఆ) చంపకమాల (ఇ) శార్ధూలం

11. క్రింది వాటిలో ద్విత్వాక్షరం ఏది ?

(అ) పుత్రుడు (ఆ) అమ్మ (ఇ) శత్రృుడు

12. డుమువులు __________ ఏ విభక్తి ప్రత్యయాలు.

(అ) ప్రథమా విభక్తి (ఆ) ద్వితీయా విభక్తి (ఇ) తృతీయా విభక్తి

13. బాలుడు అనునది __________ వచనము.

(అ) నిత్య ఏకవచనము (ఆ) నిత్య బహువచనము (ఇ) ద్వివచనము

14. క,మ,ల,ప అనువానిలో అనునాసికమేది ?

(అ) మ (ఆ) ల (ఇ) ప

15. హల్లులు __________ ఎన్ని.

(అ) 16 (ఆ) 3 (ఇ) 37

## భాగము – II / PART - II

**(18 మార్కులు) / (18 Marks)**

### విభాగము – 1 / SECTION - 1

ఈ క్రింది వానిలో **ఏవేని నాలుగు** ప్రశ్నలకు జవాబులిమ్ము. **4x2=8**

Answer **any four** questions from the following.

**16.** నన్నయ్య కలం గొప్పతనమేమిటి ?

**17.** చెరువు గట్టు జ్ఞాపకాలు ఏవి ?

**18.** నగరంలో పేద రైతుల పరిస్థితి ఎలా ఉందని కవి వర్ణించారు ?

**19.** ఎద్దును కొన్న కొత్తలో యజమాని ఎలా చూసేవాడు ?

**20.** 'తాళ్ళపాక చెరువు' అని పేరు రావడానికి కారణమేమి ?

**21.** సానియా మీర్జా ఎప్పుడు ఎక్కడ జన్మించారు ? తల్లిదండ్రుల పేర్లను తెలుపండి.

### విభాగము – 2 / SECTION - 2

ఈ క్రింది వానిలో **ఏవేని ఐదు** ప్రశ్నలకు జవాబులిమ్ము. **5x2=10**

Answer **any five** questions from the following.

**22.** సవర్ణదీర్ఘసంధి సూత్రమును వ్రాయుము.

**23.** లింగములు ఎన్ని ? అవి ఏవి ?

**24.** సరళములు అనగానేమి ? అవి ఏవి ?

**25.** అనునాసికాలు ఎన్ని ? అవి ఏవి ?

[ Turn over

26. ప్రథమా తత్పురుష సమాసం అనగానేమి ? ఉదాహరణ ఇమ్ము.

27. ఉభయాక్షరములు ఎన్ని ? అవి ఏవి ?

28. ఆమ్రేడితం గురించి వ్రాయండి.

## భాగము – III / PART - III

### (18 మార్కులు) / (18 Marks)

### విభాగము – 1 / SECTION - 1

**ఏవేని రెండు** ప్రశ్నలకు జవాబులిమ్ము. **2x3=6**

Answer **any two** questions from the following.

29. జానపద గేయాలను ఎవరు, ఎందుకు పాడుకుంటారు ?

30. సొంత పుస్తకం వలన ప్రయోజనాలను వివరించండి.

31. నందగోపుడు ఆరాటపడటానికి గల కారణం ఏమి ?

### విభాగము – 2 / SECTION - 2

**ఏవేని రెండు** ప్రశ్నలకు జవాబులిమ్ము. **34** వ ప్రశ్న **తప్పక** రాయవలెను. **2x3=6**

Answer **any two** questions. Q.No. **34** is **compulsory**.

32. చండాలుని గురించి వ్రాయండి.

33. "మేలు కొలుపు" అను గేయమును రచించిన కవి ఎవరు ? ఆయన కాలమును, ఇతర రచనలను తెలుపుము.

34. (అ) కలమా ! ............. ఒక్క కూలారెడిన్ అను పద్యమును పాదభంగము లేకుండా వ్రాయుము.

**లేదా**

(ఆ) నా వెంట నితఁడు ............ వసియింతున్ అను పద్యమును పాదభంగము లేకుండా వ్రాయుము.

## విభాగము – 3 / SECTION - 3

**ఏవేని రెండు** ప్రశ్నలకు జవాబులను వ్రాయుము. 2x3=6

Answer **any two** questions.

35. అతిశయోక్తి అలంకారమును గూర్చి వివరించుము.

36. ఉత్పలమాల లక్షణాలను గూర్చి వ్రాయుము.

37. సప్తమీ తత్పురుష సమాసం గురించి వ్రాయండి.

## భాగము – IV / PART - IV

**(25 మార్కులు) / (25 Marks)**

**అన్ని** ప్రశ్నలకు జవాబులిమ్ము. 5x5=25

Answer **all** the questions.

38. (అ) తిన్నని ముగ్ధభక్తి పాఠ్యభాగ సారాంశాన్ని వ్రాయండి.

**లేదా**

(ఆ) రంతిదేవుని పాఠ్యభాగ సారాంశాన్ని వ్రాయుము.

39. (అ) నదుల అనుసంధానం వలన ప్రయోజనములేవి ?

**లేదా**

(ఆ) మీ గ్రామాల్లో జరిగే జాతర విధానాన్ని రాయండి.

40. తెలుగులోనికి అనువదించుము.

Agriculture is the backbone of our country and so it has to be developed intensively. Since land cannot be expanded, the available land has to be put to maximum use. We have to grow two crops now. Where we were growing only one. Modern methods of cultivation should be adopted. Pest control cannot be forgotten. Marketing helps the development of agriculture.

[ Turn over

41. క్రింది గద్యమును చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

వంగారి మాథాయ్ 1940 ఏప్రిల్–1 న కెన్యా సెంట్రల్ ప్రావిన్స్ నైరీ జిల్లాలోని "ఇహిదె" గ్రామంలో 'కికియు' అనే ఓ ఆదివాసి కుటుంబంలో జన్మించెను. వంగారి చిన్న నాటి రోజుల్లో ఆడపిల్లలకు చదువుకునే అవకాశం చాలా తక్కువ. అయినప్పటికీ తన ఎనిమిదవ ఏట తన సోదరులతో కలిసి చదువుకున్నారు. 1959 లో ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేసెను.

**ప్రశ్నలు :**

(1) వంగారి మాథాయ్ ఎప్పుడు జన్మించెను ?

(2) వంగారి మాథాయ్ నివసించిన గ్రామం పేరేమి ?

(3) వంగారి మాథాయ్ ఏ కుటుంబంలో జన్మించారు ?

(4) ఎన్నవ ఏట తన సోదరులతో కలిసి చదవడం ప్రారంభించారు ?

(5) ఉన్నత పాఠశాల విద్యను ఏ సంవత్సరంలో పూర్తి చేసారు ?

42. (అ) రహదారుల దుస్థితిని విన్నవిస్తూ జిల్లాధికారికి లేఖ వ్రాయుము.

**లేదా**

(ఆ) నీవు చేసిన విహారయాత్రను గూర్చి తండ్రికి లేఖ వ్రాయుము.

## భాగము – V / PART - V

**(24 మార్కులు) / (24 Marks)**

క్రింది ప్రశ్నలకు జవాబులిమ్ము. **3x8=24**

Answer the following questions.

43. (అ) "తిరుపతి గంగ జాతర" పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

**లేదా**

(ఆ) తెలుగు జానపద గేయాల సారాంశాన్ని రాయండి.

44. (అ) కనువిప్పు పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

**లేదా**

(ఆ) చెలిమి పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

45. (అ) 'అవయవ దానం' అను అంశంపై వ్యాసాన్ని వ్రాయుము.

**లేదా**

(ఆ) "వర్షపు నీటి సేకరణ" అనుదానిపై ఒక వ్యాసమును వ్రాయము.

- o O o -